నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ఖమ్మం

బుధవారం 8 నవంబర్ 2023 | WEDNESDAY, NOVEMBER 8, 2023 | KHAMMAM | పేజీలు PAGES : 12

### ఓటమి భయంతోనే

## నాపై తుమ్మల దిగజారుడు వ్యాఖ్యలు

- ఆయన గౌరవప్రదంగా మాట్లాడలేకపోతున్నారు
- నాపై బట్ట కాల్చి మీద వేస్తానంటే.. ఊరుకునేది లేదు
- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్

8వ పేజీలో



మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



పూల వ్యాపారిని కలిసి ఓటు అభ్యర్థిస్తున్న సండ్ర వెంకటవీరయ్య

### రూ.వెయ్యి కోట్లతో

## సత్తుపల్లి అభివృద్ధి

- 60 ఏళ్లలో కానరాని అభివృద్ధిని పదేళ్లలో కేసీఆర్ చేసి చూపించారు
- 15 ఏళ్లుగా మీ అభిమానాన్ని పొందుతున్నా.. ఈ సారీ గెలిపించండి..
- తల్లాడ ప్రచారంలో బీఆర్ఎస్ సత్తుపల్లి నియోజకవర్గ అభ్యర్థి సండ్ర

వివరాలు IV లో..

### ఊపందుకున్న

## నామినేషన్ల పర్వం

- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 25 దాఖలు
- జోరుగా స్వతంత్ర అభ్యర్థుల నామినేషన్లు

IV లో..

### ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీలో కుతకుత

# హస్తంలో కుస్తీ

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి 'హస్త'వ్యస్తంగా మారింది. శాసనసభ అభ్యర్థుల టికెట్ల కేటాయింపు కుమ్ములాటలు, తిరుగుబాట్లు, తిట్ల పురాణాలకు దారితీసింది. కష్టాల్లోనూ ఏళ్లుగా పార్టీనే నమ్ముకొని జెండా మోస్తే.. కార్యకర్తలకు అండగా నిలిస్తే.. టికెట్లు మరొకరికి కేటాయించడం సబబు కాదంటూ పార్టీ అగ్రనేతల తీరుపై మండిపడ్డారు. టికెట్ ఆశించి భంగపడిన నేతల అనుచరులు ఆగ్రహంతో ఊగిపోతూ మూకుమ్మడి రాజీనామాలు చేస్తామని చెబుతూ.. తిట్ల దండకాన్ని లంకించుకున్నారు. బీసీలు, సీనియర్లను కాదని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తమ అనుకూలురకే టికెట్లు ఇచ్చుకోవడంతో ఉమ్మడి జిల్లా పార్టీలో అసమ్మతి తారస్థాయికి చేరింది. సోమవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ మూడో జాబితాలో అశ్వారావుపేట, వైరా, సత్తుపల్లి, ఇల్లెందు నియోజకవర్గాలకు అభ్యర్థుల పేర్లను కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించడంతో టికెట్ రాని నేతలు ఆగ్రహంతో రగిలిపోయారు. అశ్వారావుపేట, కొత్తగూడెం, సత్తుపల్లి, ఇల్లెందు నియోజకవర్గాల్లో అసమ్మతి జ్వాలలు ఎగసిపడుతున్నాయి. కొత్తగూడెం టికెట్ ఆశించి భంగపడిన ఎడవల్లి కృష్ణ కాంగ్రెస్ రెబల్‌గా నామినేషన్ వేసేందుకు సిద్ధమయ్యారు. అక్కడ సీపీఐకి కేటాయించడంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అశ్వారావుపేట టికెట్ తనకు దక్కకపోవడంతో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు హైదరాబాద్‌లో మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. సత్తుపల్లి అసెంబ్లీ టికెట్ మానవతారాయ్‌కు కేటాయించకపోతే కాంగ్రెస్ రెబల్‌గా పోటీకి నిలుపుతామని ఆయన అభిమానులు ప్రకటించారు. మాజీ మంత్రి సంభానికి సత్తుపల్లి టికెట్ రాకపోవడంతో ఆయన అనుచరులు మూకుమ్మడి రాజీనామాలు చేశారు. వైరాలో అభ్యర్థి మాలోతు రాందాస్ నాయక్ పేరును ప్రకటించి ఆ తర్వాత నిలిపివేసినట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా అగాధంలో పడింది.

*- ఖమ్మం, నవంబర్ 7 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*



- టికెట్లు దక్కని అభ్యర్థులు, అనుచరుల ఆగ్రహం
- సీనియర్లు, బీసీలకు మొండి 'చేయి'
- కొత్తగూడెంలో రెబల్ అభ్యర్థిగా బరిలో ఉంటానని ఎడవల్లి ప్రకటన
- అశ్వారావుపేట టికెట్ దక్కని మాజీ ఎమ్మెల్యే తాటి.. మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక
- సత్తుపల్లిలో సంభాని వర్గీయుల మూకుమ్మడి రాజీనామా
- మానవతారాయ్ రెబల్‌గా నామినేషన్ వేస్తారని అభిమానుల ప్రకటన

IV లో..

### ఆరు గ్యారెంటీలు కాదు..

## నూరు అబద్ధాలు..

- ప్రజాక్షేత్రంలో గెలువలేకనే కాంగ్రెస్ నేతల తప్పుడు ప్రచారాలు
- సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటేయండి
- చింతకాని ప్రచారంలో బీఆర్ఎస్ మధిర అభ్యర్థి లింగాల కమల్‌రాజు

2



వందనం ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న లింగాల కమల్‌రాజ్



నేలకొండపల్లి మండలంలో కందాళ ప్రచారం

### అర్హులందరికీ

## ప్రభుత్వ పథకాలు

8వ పేజీలో

- అవి కొనసాగాలంటే మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలి
- కేసీఆర్ మరోసారి సీఎం అయితేనే పాలేరుకు దళితబంధు
- నేలకొండపల్లి ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ

## కాంగ్రెస్, బీజేపీలవి కట్టు కథలు

- ప్రజలెవరూ వాటి మాటలను విశ్వసించడం లేదు..
- కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయం
- ఎన్నికల ప్రచారంలో వైరా ఎమ్మెల్యే రాములునాయక్
- సంక్షేమానికి చిరునామా తెలంగాణ: బానోత్ మదన్‌లాల్

వివరాలు IV లో..



ప్రచారం చేస్తున్న మదన్‌లాల్, పక్కన రాములునాయక్